Regd No. N. 45 / M 3813

102529

వెల ఒక అణా

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౯ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౩ వృషసంII ఆషాఢ బII ౬ (౧౪-౭-౧౯౪౧ క్రీ.శ.) సోమవారము సంచిక ౨౧

గోలకొండ ప్రెస్

[illegible]

హిందువుల పండుగలు

కర్త సు. ప్రతాపరెడ్డి

౩౦౦ పుటలు వెల ౧ రూ. ...

వలయువారు:- మేనేజరు గోలకొండ పత్రిక

యూరోపు మహాయుద్ధము

స్టాలిన్ దుర్గశ్రేణి భేదించబడింది

జర్మను టాంకులుమాత్రం దుర్గశ్రేణిని దాటినవి

"ముందుకుసాగిపోవు మార్గాలనేకములను కేయుచున్నవి"

౩,౩౦,౦౦౦ మంది జర్మను సైనికుల నష్టం

(ప్రత్యేక ప్రతినిధి)

[illegible]

మూడు వేల మైళ్లపొడుగున జర్మనుల సేనల గమనము అరికట్టబడినది

[illegible]

విషీ రహస్యము

[illegible]

టర్కీ స్థితి

[illegible]

క్రియున్‌హాట్ బ్రిటిషువారి వశమయ్యెనా?

[illegible]

సిరియా యుద్ధము

[illegible]

ఆఫ్రికాయుద్ధము

[illegible]

సిరియా యుద్ధము

విషీ ప్రభుత్వ ప్రకటన

[illegible]

బ్రిటిషువారిపై యుద్ధము

[illegible]

చీనా-జపానుయుద్ధము

[illegible]

జర్మను - అమెరికను నౌకా యుద్ధము జరుగుచున్నదా?

[illegible]

జర్మనీ పై బ్రిటిష్ వారి దాడులు

[illegible]

పూర్వపు రష్యా విదేశాంగ మంత్రి లిట్వినాఫ్ గారి ఉద్బోధ

ఒకేమారు రెండు దేశాలూ ఏకాపిర హిట్లరుమీద కత్తికట్టాలి.

[illegible]

కరీంనగరు మద్యనిరోధక సంఘ వార్షికోత్సవము

—

ఆంధ్రగ్రంథాలయ స్థాపన

—

ది. 30-6-41 నాటి సాయంత్రం మహారాజశ్రీ రాంగోపాల్ బాలికాపాఠశాలలో కరీంనగరు మద్యనిరోధక సంఘ స్వచ్ఛంద సేవాదళము వారు బాలుడీయ ప్రజా వాదము చే జయజయ ధ్వానములు మోగ విద్యాధికులగు దేశసేవాధురంధరులగు మహారాజశ్రీ గాదిరాజు రామకోటేశ్వరరావు హైకోర్టువకీలుగారు అధ్యక్షతవహింప బలంగించిరి. తర్వాత కరీంనగరు బాలికలు ప్రార్థనానంతరం స్వచ్ఛంద సేవాదళమువారు బహు చక్కగా మద్యనిరోధక గీతములు పాడిరి. పద్మశాలీ వేద పాఠశాల సభ్యులు ఆశీర్వచనము చేసి ఈ క్రిందివిధముగా మద్యపానమును గురించి ఉపన్యసించిరి.

డాక్టర్ జోషి

అయ్యా మద్యము సేవించుటవలన చాలా కష్టములు కలుగుచున్నవి. ఏమి యనగా శరీరము క్షీణించుచున్నది, మతిభ్రమలు చెలరేగుచున్నవి, వ్యభిచారము, అనేకవిధములైన బాధలవలన మానవ నష్టము కలుగుటవలన మానవుడు దయనీయుడు కాజాలడు. చూచితిరా ప్రపంచములో జాతులలో జాతి మానవజాతియే యుత్తమజాతిగా పరిగణింపబడుచున్నది. యిట్టి జాతినుండి దుష్టమగు మద్యమును సేవించి జంతుజాతిలో చేరుచున్నారు. అయ్యా రోజుల వ్యాయము రోజు దుర్వ్యసనము మద్యమునూడదు మానవజాతిలో పరిగణింపబడుదురు. మద్యము మానుటకొక ఉపాయము, మద్యము త్రాగుటకు ముందు విహారమునకు వెళ్ళడమో గ్రంథాలయమునకు వెళ్ళడమో, విద్యావంతులతో కలవడమో యిట్లు చేయుటవలన దురభ్యాసము తప్పక తగ్గిపోవును.

నవాబ్ ఖాజా తపర్ హుస్సేన్ సాహెబు

అయ్యా యీ మహాసభలో చెప్పదలచేమనగా మా హిందూస్థానీయులైనను మీరు త్రాగెడి కల్లువలన ఘోరమైన నష్టము లున్నవి. విచారమనుభవించెదరు దరిద్రమునుండి బాధ చాలా విచారముగానున్నది. మరియు దరిద్రఘోరనష్టములే గాక ప్రాణహాని గలుగుచున్నది. రోజుకూలీలు పాపాల నిమిత్తము వారికి తగినంత భోజనమైనా మంచిపద్ధతులు లేవు. మరియు చాలామంది ప్రపంచములో అన్ని మతములవారును యీ మద్యపానము సేవించుచున్నారు. కావున మద్యమునకు పెట్టు డబ్బు యింటిలో భార్యాపిల్లలకు వినియోగించినచో అష్టయిశ్వర్యము లనుభవింపవచ్చును, యిది త్రాగుట పెద్ద బుద్ధిలేక అనవచ్చును.

రాజశ్రీ వెల్దుర్తి మాణిక్యరావుగారు

మహాశయులారా మద్యము సేవించుటవలన ఎన్ని కష్టములు బడయుచున్నామో మనకు తెలియనిదేమి. మనయింట్లో కల కల్లోలములే గాక వీధి కష్టములు చాలా సంభవించుచున్నవి, మనయిండ్లలో గల బాల్య వివాహములవల్ల, విధవావివాహ నిరోధములవలన మరింతనష్టమగుచున్నదని మీకు చక్కగా చెప్పుచున్నాను. ఇట్టి మద్యమువలన అధిక కష్టము మరియు మానప్రాణనష్టములు సంభవించుచున్నవి. చూడండి కొద్దిరోజులక్రిందట ఒక గ్రామములో ఒకయింటివారు ప్లేగువ్యాధివలన చనిపోవుచున్నారు గాని మద్యము సేవనాశక్తి వలన వారే స్వయముగా తన కుటుంబమంతయు కూడ మద్యమహాశక్తికి బలియగుచున్నారు, గాన యిట్టి శక్తిని పారద్రోలిన సుఖసౌఖ్యము లనుభవించుట నిక్కము. నాకు యీ సంఘమువారు చేసిన ప్రచారము ఉత్సాహముతో చేసిన కార్యక్రమము యీ సభ రహదార్లట్లు స్వచ్ఛంద సేవకుల జూచిన చాలా ఆనందముగలుగుచున్నది. కావున యీ మహాసభవారికి నా అభివందనములు.

మ.రా.శ్రీ కాళోజి నారాయణ రావు గారు

అయ్యా! మద్యము సేవించెడివారలు పశువులతో సమానమగు పనుల చేయుచున్నారు. యిందువలన ధనమాన ప్రాణనష్టములు గలుగుచున్నవి. గాన మానవులవలె గావలయునంటే మద్యము విడనాడవలెనంటే మనదేశమునగల (౧౧౬) మతములన్నియు ఐక్యతగలిగి రెండే మతములు ఏర్పాటుచేసుకొనవలెను. అప్పుడు గాని మద్యమును విడనాడుటకు సులభమగుమార్గము దొరకదు, అమతములు రెండే వియన "త్రాగెడి మతము త్రాగనిమతము" అను పేరెంటిని నూతనముగా చేర్పరచి త్రాగనిమతమువారు త్రాగేమతమువారిని తమ సంఘములో కలిసుకొని అసంఘమును క్రమేణా క్షీణింపజేసి తమను తమను అభివృద్ధిచేసుకొని దేశములోని మద్యము పాపిశాచిని పారద్రోలిన పంచభక్ష్య పరమాన్నములు లభింపగలవు,

(౫) పండితజయదేవ్ గారు.

ప్రజారంజకముగాను, అత్యుత్తమమైన వాక్చాతుర్యముతో, మద్యపానమును గురించి కష్టములు, మానినందువలన సుఖములు, విపులముగా హిందీలో ఉపన్యసించిరి.

(౬) శ్రీమతి వానీ రెడ్డి సాతుమాయమ్మ గారు.

(గుంటూరు, శారదానికేతన ప్రచారకురాలు,

మహాశయా. మీరుస్థాపించిన మద్యనిరోధక సంఘము అభివృద్ధి చెందుచున్నందున చాలా సంతోషము, అయ్యా పశువు గడ్డి తినుచున్నదిగాని, పనిచేయుచున్నదిగాని దానికన్న హీనముగా మెలగుచున్నాము—ఏలనన కల్లు త్రాగినమాత్రాన ఊరకొనక రోడ్లపైబడి జ్ఞానహీనులై కోటిక వద్దినదేవాగడము-యింతేగాదు ధనమానములు లెక్కించక కుదకు ప్రాణములుకూడా కోల్పోవుచున్నారు-చూచితిరా ఇంతకన్న హీనము మరొకటికావలెనా- రోమములవమానము మద్యము అనుపిశాచిని విడిచినట్లయితే పైఅంశములు రాకుండుటయేగాక అష్టయిశ్వర్యములు లభించగలవు... అని మద్యనిరోధక గీతములు పాడి ముగించిరి ...

౭ మ-రా-శ్రీ-పోలాకృష్ణమూర్తి గారు:

మహాశయా మనఓరుగల్లుపట్టణము సువర్ణము తో సమానమైనదని ప్రపంచమంతటను అందులో మీకుగూడ తెల్పి యుండెను-గాని అట్టి అదృష్టములేక, దురదృష్టము సంభవించినది-రూలావంటే మద్యసానములని. ఇట్టిమద్యము విడనాడితిరా మనఓరుగల్లు ప్రఖ్యాతిని తిరిగి పునరుద్ధరించినవారగుదురు గాన విడనాడుటయే శ్రేయస్కరము.

౮ మ-రా-శ్రీ-మ-ని- సంఘ కార్యదర్శి వనం వెంకటయ్యగారు తమ కార్యనివేదిక చదివి వినిపించినతర్వాత. రాజశ్రీ కొండూరి రామలింగం శ్రేష్ఠిగారు యీ సంఘమునకు యిల్లునిమిత్తమై స్థలముకొనియిచ్చుటకు వాగ్దానముచేసినందుకు వారికి నా కృతజ్ఞతాపూర్వకవందనములర్పించుచున్నాననిపలికిరి.

౯ శ్రీయుత వెల్దుర్తి మాణిక్యరావుగారు: మనకేంద్రసంఘమునకు చాలాదు ది ఆర్థికముగా భూమియిండ్లు తగుపటిరములు యింకా అనేకములుయిచ్చియున్నారు. ఇందుకు జిల్లాసంఘము నగల గ్రామసంఘమునకు ఒకగృహనిమిత్తమై స్థలమునిచ్చెదమని వాగ్దత్తముచేసిన శ్రీయుతులు-కొండూరిరామలింగంగారికి నా కృతజ్ఞతావందనములర్పించుచున్నాను-

౧౦ రంగశాయిపేట మద్యపాననిరోధకసంఘ కార్యదర్శి సంఘాభివృద్ధి నిగురించి కొద్దిగా ముచ్చటించిరి.

౧౧ "అధ్యక్షోపన్యాసము"

మహాశయులారా చూచితిరా మద్యమురేమి చేయుచున్నదో, హింసమహాత్ముడీయ, క్రైస్తవులని భావించక అన్ని మతములవారికి ప్రాణకోటి నానావిధముల పాడుచేయుచున్నదిగాన, దానిని మతములేదు ధనమాన ప్రాణములు దీయుటలో నైచ్యశక్తి' ఇట్టిశక్తిని పారద్రోలాలంటే మన మన శక్తి కావలయును. యీ మద్యమనే మహాశక్తిని పారద్రోలుటకు కంకణముగట్టిన నవాబ్ మీర్ లాయార్జంగుబహదూరుగారికి నాకృతజ్ఞతగాన యిట్టిమద్యము త్రాగుటమానిన మనకష్టములు నివారించి అభివృద్ధినొనరించగలదు. మనసంఘాభివృద్ధికై శ్రీయుత కొండూరు రామలింగం శ్రేష్ఠిగారు ఒకగృహము కట్టుటకు స్థలమియ్యునట్లు వాగ్దత్తముచేసినందులకు వారికి కృతజ్ఞత.

పిమ్మట జయజయధ్వని పూర్వక కరతాళ నినాద సంయుత కార్యదర్శ్యంత్యోపన్యాసముతో సభముగింపబడెను.

ఆంధ్రగ్రంథాలయస్థాపన

ది 30-6-41 యీదినమునసే మద్యపాననిరోధక సభానంతరం శ్రీయుత పర్వా రంగారావుగారి యాజమాన్యముక్రింద రాజశ్రీ మాశెట్టి పాపయ్యగారు, వనం వెంకటయ్యగారు ఉపన్యసించిరి. పిమ్మట అధ్యక్షులగు శ్రీయుత పర్వా రంగారావు హైకోర్టువకీలుగారు, సంక్షిప్తోపన్యాసముచేసిరి, పిమ్మట గ్రంథాలయ ప్రారంభోత్సవము జరిగెను. గ్రంథాలయాభివృద్ధికి యీ దిగువ వారెన్నుకోబడిరి.

అధ్యక్షులు	మాశెట్టి పాపయ్యగారు	
సహాయాధ్యక్షులు	రాచర్ల రాజలింగం	,,
కార్యదర్శి	వనం వెంకటయ్య	,,
సహాయకార్యదర్శి	కసుమ నరసింహం	,,
కోశాధిపతి	బొడ్లం శంకరయ్యగుప్త	,,

మరియు కార్యనిర్వాహకవర్గముగా (౧౨) గురు రేమున్నకోబడిరి. పిమ్మట వనం వెంకటయ్యగారు లేచి చిన్నలనక పెద్దలనక మాయాహ్వానమంగీకరించి వచ్చినవారికి సంఘముతరపున కృతజ్ఞతావందనములర్పించుచున్నాము. రెండవదిరేమనగా మద్యపాననిరోధకసంఘముతరపునుంచి యింకా పల్లెటూరులలో ౭-౫ సంఘముల స్థాపించవలసి వున్నది గాన కేంద్రసంఘమువారికి మనవిరేమనగా ప్రత్యేకించి ఒకప్రచారకుని ఏర్పాటుచేస్తేబాగుంటుందనికోరగా రాజశ్రీ వెల్దుర్తి మాణిక్యరావుగారు ఆలోచించి అట్లేఏర్పాటుచేసెదమని వాగ్దత్తముచేసియుండిరి. పిమ్మట సుమారు ౧౦-౯-౧౦ ల వరకువచ్చిన ౨,౩ వేలమందికి మంచిఫలితములు పొందవలెనంటే

ఉపాహారవిందుతో సత్కరించబడెను,

ఇట్లు,

దుగ్గిశెట్టి వెంకటయ్యగుప్త, వరంగల్.

ఖమ్మంమెట్టు, (ముకాం)
ది. 26—5—1941

మ||రా||శ్రీ ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ
కార్యదర్శిగారి సముఖమునకు

అయ్యా, బందరు

నాభర్తగారు కీ. శే. చింతపల్లి మంగపతిరావుగారు మీ కంపెనీలో భీమాచేయించి పొందిన నెం. 17,800 రు పట్టా క్లెయిము బాబతు రు. 520-1-0 అయిదువందల ఇరువదిరూపాయల ఒక అణా మొత్తమునకు మీరు మీ ఏజంటు మ. రా. శ్రీ కోదాటి నారాయణరావుగారిద్వారా పంపిన నెం. 8813 రు ఆంధ్రబ్యాంకు చెక్కు ముట్టినది. నాభర్తగారి మరణానంతరము దిక్కులేనిదాననుగాకుండా, తాముపంపిన భీమా మొత్తము ఆధారముగా నేర్పడినది.

క్లెయిము పరిష్కారమందు తాముచూపించిన సానుభూతి, సుహృదయత, క్లెయిము పత్రములు పూర్తిచేయించుటలోను, క్లెయిము ఇప్పించుటలోను మీ ఏజెంటు కోదాటి నారాయణరావుగారు వహించినశ్రద్ధ, చేసినసహాయము నాజన్మలో ఎప్పుడును మరచిపోజాలను.

చిత్తగించవలెను.

ఇట్లు,

(సం) చింతపల్లి రాజ్యలక్ష్మిగారి ఎడమ బొటన వ్రేలిముద్ర

సాక్షి,

(సం) చింతపల్లి హనుమంతరావు వ్రాలు

(సరియైన నకలు)

ఆర్యసమాజము

దశమవార్షికోత్సవము

నల్లగొండ

౧౨–౧౩శహరేవర్ ౧౩౫౦–శుక్రశనివారము లందు జరుపబడును. క్రింద పేర్కొనబడిన మహాసభావులు విచ్చేయుదురు.

పండిత మురహరిలాల్ గారు (వీరు ఉత్తరభారత సుప్రసిద్ధ పండితులు)

నరేంద్రగారు– ఉపమంత్రి ఆర్యప్రతినిధిసభ హైదరాబాదు స్టేటు

బన్సీలాల్ వ్యాసుగారు. ముఖ్యాధిష్ఠాత గురుకుల్ అనంతగిరి.

ప్రతిదినము ఉదయము హవన (యజ్ఞ) ము సాయంత్రము ఉపన్యాసములు స్థానిక ఆర్యసమాజ భవనమున జరుగును.

స్త్రీలకు ప్రత్యేకస్థలమేర్పాట్లు యుండగలవు.

ఇట్లు

లక్ష్మీకాంతరావు (వకీలు)

మంత్రి ఆర్యసమాజము (నల్లగొండ)

వైదికాంధ్ర బాలికా పాఠశాల

నల్లగొండ.

కృషసం॥ జ్యేష్ఠశు౧౫ శుక్రవారమునుండి పాఠశాల ఆరంభింపబడినది. ఈసంవత్సర పరీక్షా ఫలము చాలాసంతోషకరంగా యుండినది గత సంవత్సరము ఈపాఠశాలలో నాలుగుతరగతులు ఇద్దరి అధ్యాపికలతో నడపించబడుచుండెడివి, ఈసంవత్సరము వైశాఖ ౨ రవివారము సమావేశమైన కార్యకారిణీసభవారి తీర్మానమునను సరించి ౫వతరగతి పెంచ్బడ్డు మూడవ అధ్యాపికకు అనుమతినివ్వబడినది.

వైదికాంధ్ర బాలికా వసతిగృహము కొద్దికాలములో వైదికాంధ్రబాలికా పాఠశాలఅధ్యక్షులును ఆంధ్రమహాసభ ఆహ్వానసంఘాధ్యక్షులును శ్రీయుత వెదిరె గోపాల్ రెడ్డిగారు చేయు మూలసహాయముచే నెలవిచ్చినట్లు శ్రీమాన్ రాజా బహద్దుర్ వెంకటరామారెడ్డి ఓ.బి.ఇ.గారి శుభకరహస్తముచే ఆరంభింపబడును. పాఠశాలవెనుక భాగము పురస్కరించుకొని ఆయనతోటను వసతిగృహ ఆరంభోత్సవ తేది నిశ్చయించబడును. నల్లగొండజిల్లాప్రాంతమువారికి ఈపాఠశాల వసతిగృహము చాలాఉపయోగకారిగాయుండి తమతమ పుత్రికలకు గుణసంపన్నులుగా చేసి విద్యాభివృద్ధికి ప్రోత్సాహముగ అందించవలసినదని నల్లగొండజిల్లాప్రముఖులెంతో ప్రకటించినారు.

ఇట్లు

భద్రదేవసిద్ధాంతి

కార్యదర్శి,

వైదికాంధ్ర బాలికా పాఠశాల

నల్లగొండ.

నజాంరాష్ట్ర పద్మశాలి యువజన సంఘమువారు రాత్రి పాఠశాల స్థాపించుట

అషాఢశు౹౫ సాయంత్రము శంకరబాగు దేవాలయమునందు చిలక రామయ్యగారి అధ్యక్షత క్రింద సమావేశము గావింపబడెను. విద్యావశ్యకతను గురించి సభ్యులు ఉపన్యాసములు జరిగినతరువాత అధ్యక్షులవారు బీదవిద్యార్థులకు (౨౦)పలకలు బలపములొసంగుచు పాఠశాలప్రారంభోత్సవముగావించిరి. శ్రీ భక్షీతరి నారాయణగారిని విద్యార్థులకు సులభముగా బోధపరుచునట్లు చిద్దగురువులయునని తెలిపిరి. తదుపరి యువకసంఘాధ్యక్షులు దేవాలయాధికారికిని పూజారిగారికిని శ్రీమాన్ చిలక రామయ్యగారికిని, స్థానికప్రముఖులగు శ్రీదాసరినరసయ్యగారికిని కృతజ్ఞతావందనములర్పించిరి. విద్యానిధికై కొసంగిన విరాళములు. శ్రీమాన్ చిలకరామయ్యగారు రు.౨౫ ఇతరులు ౭ రూపాయిలిచ్చిరి.

బీబీనగరము

హైదరాబాదు (దక్కన్), షహరేవరు ౬ (స్వ. వి.)

ఈగ్రామములో వర్షములేక కొరతవలన మేతలేక పశువులున్ను మనుష్యులున్ను మలమలమాడి పోవుచున్నారు– యిక్కడమంగలి వెంకమ్మఅను మంత్రసానికలదు. ఎప్పటికి దూరప్రదేశముల నుండి సాతికమంది స్త్రీరోగులు గర్భాశయము చెడినవారు బొప్పులబాధచేస్తువుండేవారు. ఇక్కడ వైపాకు వెంబడునీరు ఖరీదుచేయుచున్నారు– ధనికులైనవారు బీదరోగులకు సహాయార్థము పత్రముకట్టించి అన్నపానాదుల సౌకర్యము కల్పించిన ఈ మంగలి వెంకమ్మ ఉచిత ఔషధసహాయముచేయుటకు సిద్ధముగానున్నట్లుగా తెలియుచున్నది.

బాదేపల్లి భారతము

జానపాటి సత్యనారాయణగారిని పోలీసువారు పిలిపించుట

బాదేపల్లి, ౨౯–౯–౫౦

(ఓ–వి–)

నిన్నటిదినం ఉదయం పోలీసు అమీనుగారు యిక్కడికి రెండుమైళ్ళదూరంలోవున్న అమీను కచేరీకి హిందూస్థాన్ మ్యూచువల్ యిన్సూరెన్సుకంపెనీ ఆర్గనైజరుగారగు శ్రీయుత జా. సత్యనారాయణగారిని పిలిపించి వారివృత్తి నివాసము ఆదాయము అడిగివ్రాసుకొనిపంపించిరి దాదాపు ౪ సంవత్సరములనుంచి ఈగ్రామములోనివసించుచున్న జా. సత్యనారాయణగారిని క్రొత్తగవచ్చిన ముసాఫిర్ ను విచారించినట్లు స్టేషనుకు పిలిపించి ఇన్నాళ్ళతరువాత ఇప్పుడువ్రాసుకొనుటలోగల విశేషమింకను తెలియుటలేదు. ఖండేరావుగారికూడ పోలీసుస్టేషనులో హాజరుకమ్మని కబురువచ్చినట్లు తెలియుచున్నది, నేడో రపో ఖండేరావుగారు అమీనుకచేరికి వెళ్లనున్నారు.

రాత్రిపాఠశాల

రాంపురం

(ఓ–వి–)

మహబూబునగరంజిల్లాలోని కోయిలకొండ సమీపములోనుండు రాంపురంఅను గ్రామములో యిటీవల కొన్నియిబ్బందులవలన రాత్రిపాఠశాల ఆపివేయబడియుండెను. మరలయిప్పుడు ప్రారంభింపబడినది. శ్రీయుత ఎం. రామిరెడ్డిఅనువారు ఉపాధ్యాయులుగా యుక్తులైయున్నారు. పాఠశాలకొనసాగుచునట్లుగా గ్రామస్థులలో ఉదారులుసహాయపడుటకు వాగ్దత్తముచేసినారు.

పెద్దేముల (గుల్బర్గా)

(ఓ–వి–) పెద్దేముల ౫–౧౦–౫౦.

యీగ్రామము మరియు చుట్టు గ్రామాలలో కలరావ్యాధినుండి నష్టమైన అనాథులైనవారికి పసహాయార్థమై బట్టలు, గింజలు, రూపాయిలు యిచ్చుటకు గుల్బర్గాజిల్లాకలెక్టరుండి రాజ్ వాల్ చంద్ కోఠారి వకీల్ గారు చించోలితాలూకానుండి రా॥ గోవిందరావు (ఖాయంఖాని) తహసిల్ దారుగారువచ్చి యిక్కడ కొందుదినములు బసచేసి యిక్కడ మరియు యితరగ్రామం బీదలకు సహాయంచేసి వెడలిపోయినారు, ఆందాజ వకవంద రూపాయిలు దానంచేసినటుల తెలియుచున్నది. యిక్కడకూడ గ్రామంలో సహాయార్థం చందా ప్రోగుచేసి అందుకు కమిటీచేసి రా॥ యస్. రాంచంద్రారెడ్డి దేశముఖ్ గారిని అధ్యక్షులుగా చేసి వెళ్లినారు.

లక్ష్మణరాయ పరిశోధకమండలి

౧౦–౭–౪౧ నాటి గోలకొండలో హుజూరునగరు తా॥ ఫత్తేపురంలో శాసనమున్నట్లు ప్రకటించినారు– భోజనాదిసౌకర్యములుకూడా నాగు వెళ్లినవారికికలిగింపచేస్తామని మనవిచేసుకున్నారు. ఇతరులెవ్వరూ యీపనిని నెరవేర్చుటకు పూనుకొనకున్నను లక్ష్మణరాయ పరిశోధకమండలివారికి తప్పక నెరవేర్చవలసినబాధ్యతగలదు– ఈమధ్య మండలియందు క్రొత్తసభ్యులనుకూడా చేర్చుకున్నట్లును అందులో శ్రీబిరుదు శేషయ్యగారిని సంయుక్త కార్యదర్శిగా ఏర్పాటు చేసినట్లును విన్నాము–

ఇదివరకున్న పాతమెంబర్లువిట్లావున్నా క్రొత్తగాచేర్చుకున్నా వీరినాటుత్సాహంతో కార్యక్రమానికిముందంజవేయుటానినట్లుకనపడదు– జ్యేష్ఠమాసములో లక్ష్మణరాయ వర్ధంతిచేయనున్నట్లు వదంతిరేగె గాని అది కార్యరూపంగారాలేదు. కారణమేమిటో స్వగతమే– ఆమధ్య శ్రీరామానుజస్వామిగారూ కొంతవరకు మేలుకొలుపుపాడినారు– దానిఫలితం క్రొత్తగాకొందరిని మండలిలో చేర్చుకొనుటయేతటస్థించినట్లున్నది– గాని తక్కినవిశేషాలు చెప్పదగినట్లుగాకనపడలేదు–

హైదరాబాదు ఆంధ్రులలో ప్రారంభమైన ఉద్యమములన్నీ ఇట్లానేవున్నయి– ఇకముందైనా ఇట్టినిద్రనువదులుకొంటే బాగుంటుందని మాపోదరాంధ్రులకు మనవిచేస్తూన్నాను.

భాషాభిలాషి,

మహాకాళి పండుగ

ఆర్యమహాశయులారా!

కాపెల్లరకు తెలియజేయునదియేమనగా సికింద్రాబాదు రాణీగంజునందు జీవరక్షాజ్ఞానప్రచారకమండలిస్థాపించి ఈసంవత్సరము మహాకాళి పండుగసందర్భమున జీవదయాప్రచారముసలుపుటకుగాను ౫ మంది ముఖ్యకార్యకర్తలుగా నియమింపబడిరి.

౨౮–౬–౪౧ తేదినుండి జీవదయాప్రచారము మండలి శంకరయ్యగారి అధ్యక్షతక్రింద ప్రారంభింపబడి ప్రతిదినము ౧౬ వీధులలో జీవదయాస్మృతి ప్రభాత్ పేరీద్వారను ఉపన్యాసముల ద్వారాను ప్రచారముజరుపబడినది.

ఇంకాకొన్నివీధులలో ప్రచారము గావింపబడుచుచేయుచున్నది. ముఖ్యముగా ఈమండలివారు ప్రార్థించుచున్నదేమనగా ఈసంవత్సరము మహాకాళి పండుగసందర్భమున దేవాలయముల యెదుట జంతుబలులమాని సాత్వికపూజలనుసల్పి దేవీకృపకు పాత్రులుకాగలరని ప్రార్థన.

ఇట్లు

జీవరక్షాజ్ఞాన ప్రచారకమండలి,

౭ టిగంజ్, సికింద్రాబాదు దక్కన్.

కలకత్తాకు రానుపోను చౌకటికట్లు.

చౌకరిటర్న టికెట్లు హైద్రాబాద్ బి.జి. సికింద్రాబాదు మరియుహౌరా బల్హార్షా, నాగపూరులమీదుగా 1, 2తరగతి ప్రయాణీకులకు క్రిందనుదహరించిన విధముగా ఇవ్వబడును.

హైద్రాబాదు బి. జి. హౌరాలమధ్య. రు. అ. పై. 196-7-6 1 క్లాసు 98-5-6

సికింద్రాబాదు, హౌరాలమధ్య రు అ. పై .195-8 6 రెండవక్లాసు97-15-6

3 సంవత్సరములపైన 12 సం॥ లో పిల్లలకు సగముచార్జీ వసూలు చేయబడును

1, 2, వక్లాసు ప్రయాణీకుల నౌకరులకుకూడా రానుపోనుచార్జీలతో ఇవ్వబడును.

టికెట్లు తీసుకొన్నదినము అర్ధరాత్రిమొదలు 30 రోజులవరకు తిరిగివచ్చుటకు పనికివచ్చును.

ఇతర వివరములకు:-

చీఫ్ కమర్షియల్ మేనేజరు

సికింద్రాబాదు

హెచ్ యి. హెచ్. నైజాముస్టేట్ రైల్వే

గోలకొండపత్రిక

వృషనామసం॥ర ఆషాఢ బ॥ ౬

సోమవారము

యుద్ధము -- దాని ఫలితాలు

యూరోపు మహాసంగ్రామములో లాభమేలేదనియు సర్వత్రనష్టమే అనియు భావింపబడుచున్నది. నష్టాలేమనగా—యుద్ధముచేయు దేశాలలో ఒక్కొక్క దేశానికి దినమూ ౨౦ కోట్లరూపాయీలు వ్యయమగుచున్నవి. ఈలెక్కప్రకారము దినములుగడిచేకొలది దేశాలు దారిద్ర్యములో మునుగుచువచ్చును. గెలిచినవారు మరల కొన్ని సంవత్సరములలో దానిని పరిపెట్టుకోవచ్చును. అప్పటికిని లోటుతీరనేరదు. ౧౩౦ఏండ్లక్రిందట నెపోలియను చక్రవర్తితో ఇంగ్లీషువారు యుద్ధము చేసిరి. అప్పుడు చేసిన అప్పులింతవరకు తీరలేదు. ఏతవర్కైతే ఏషియా ఆఫ్రికాఖండాలు దాస్యఖండాలుగా నుండునో అంతవరకు యూరోపు ఖండమువారు యుద్ధాలుచేయుచునే యుందురని స్థూలముగా చెప్పవచ్చును. ఈరెండు దాస్యఖండాలను వ్యాపారలాభాలనుపొందుటకు యూరోపుఖండవాసులు యుద్ధముచేయుచునే యుందురు. మనరెండు మూడుజిల్లాలంతటిదేశాలైన హాలెండు బెల్జియం దేశాలుకూడ గొప్పరాజ్యాలను గెలిచి వాటిని తమదాస్యములో నుంచుకొన్నవి. కావున యూరోపుఖండవాసులుసుఖపడరు. ఆఫ్రికాఏషియా ఖండవాసులును సుఖపడరు.

యుద్ధముల మూలాన మారణమంత్రాలెక్కువగును. మారణయంత్రాలవలన ప్రపంచము వృద్ధికిరాదు సరా పైగా నాశనమగుచుండును. శాంతికాలములో కష్టపడినిర్మించిన నాగరికత ఒక్కదినములో యుద్ధకాలములో ధ్వంసమగును.

యుద్ధములో మానవత్వమునశించును. ఎంతబాగాశత్రుదేశములను నాశనముచేసిన ఎంతయెక్కువగాశత్రుసైన్యాన్నే కాక శత్రుదేశమందలి శిశువులను స్త్రీలనువృద్ధులను అందరిని బాంబులతో భస్మముచేసిన అంత ఘనతఅనియుద్ధము చేయువారు భావించుకొందురు. కుట్రలు మాయోపాయాలు, చారపద్ధతి, దొంగతనాలు, లూటీలు, అన్యాయాలు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, పరహత్యలు ఆత్మహత్యలు, తుదకు సంస్కృతినాశనము ఇవన్నియు యుద్ధఫలితాలుగా నుండును.

అన్నింటికన్న ముఖ్యమైనది సత్యముయొక్క హత్య. రేడియోవున్నాన ౨౪ గంటలున్నా యుద్ధములో పాల్గొన్నవారు అబద్ధప్రచారాలు చేయుచుందురు. అబద్ధములకు యుద్ధముపుట్టినిల్లని గత సంవత్సరము మహాత్మాగాంధీగారు సెలవిచ్చియుండిరి. యుద్ధమును సామ్రాజ్యవాదులు,సామ్రాజ్యకాంక్షులు ప్రపంచసముద్ధరణముననకే చేయుచున్నామని ప్రపంచమంతయు మెచ్చుకొనేఅట్లుగా యుద్ధాశయములను బాజాభజంత్రీలతో ప్రకటింతురు. అయితే ఇదంతా

"మాటలసజాడ మాయమ్మ మాత్రికాని చేతులకదేమొకో కొంత చేటుకచ్చె"

అన్నపామెతగా క్రియాశూన్యమైయుండును. ఆపతిమొక్కులు సంపతి మరుపులు అన్నట్లుగా ఆపత్కాలములో యుద్ధభాగస్థులు మేమే మంచివారము మేము ప్రపంచాన్ని ఉద్ధరింతుతాము అని చెప్పుచుందురు. ౧౯౧౪--౧౯౧౮ యూరోపుయుద్ధములో

"సంకటమైతే వెంకటరమణా"

అన్నట్లుగా ఇక ప్రపంచంలో యుద్ధాలుండకుండాచేస్తాము. ప్రపంచములో ప్రతిదేశానికిని స్వయంనిర్ణయ విధానమును అవలంబింపజేయుదుము. అందరును స్వతంత్రులుగా ఉందురుఅని యెన్నియో వరాలను ప్రకటించిరి. కాని యుద్ధమైన వెంటనే విల్సన్ గారి ౧౪ సూత్రాలకు కొత్త విశ్వామిత్రసూత్రాలు సృష్టింపబడెను. విల్సన్ గారు అయ్యగారిని చేయబోయి కోతిపిల్లనుచేసిపెట్టిపోయిరి. ఇంగ్లాండు జేమ్సురాజు పూర్వంలో ప్రతిభావంతుడైనమూర్ఖుడు (Wisest fool in Christendom)అను బిరుదమును పొందితే విల్సనుగారు మూర్ఖులలో ప్రతిభావంతుడు (most foolish wise man) అను బిరుదును సంపాదించె ననవచ్చును.

అది ౨౫ ఏండ్లనాటి ముచ్చట. చరిత్రఘట్టాలు అవతార మెత్తుచుండును (History repeats itself) అని పాశ్చాత్యులు చెప్పుచుందురు. మళ్లీ యుద్ధంవచ్చింది మళ్లీ వెంకటరమణాఅని దేవునిగూర్చి ప్రార్థనలుచేసినారు. యుద్ధాలు చేసేవారు ఇదివరలో దేవుడొకడేమెట్లుంటాడు అనేధోరణి కలిగియుండిన హిట్లరుఅనే ఆధునిక హిరణ్యకశిపునికి మాటిమాటికి

"అలవైకుంఠపురంబులో నగరిలో ఆమూల సౌధంబు దాపల మందార వనాంత నీమలో"

ఉండే(our Father in Heaven) జ్ఞాపకంవస్తున్నాడు. యుద్ధకాలములో పూజ్యశ్రీగారైన పవిత్రపోపు (Holy Pope) గారు కైస్తవలోకానికంతా జగజ్జనకుని (Universal Father) గిర్జాలలోపూజ చేసే నిమిత్తం శ్రీముఖాలు పంపుతారు.

మళ్లీ ౧౯౧౮లోవలె ప్రపంచానికి శాంతి ప్రజాసత్తకు నూతనోత్పత్తి ౧౯౩౯ ఆదిలో వాగ్దత్తముచ్చేయబడెను. అమాసచీకటిలో దొంగతోడేలు ఊరిబయటి మేకలను స్వాహాచేసినట్లుగా పక్కరాజ్యాలను ఎవరికి చెప్పకుండా గుటుక్కున మింగివేసే హిట్లరుకూడా శాంతిసంగీతులు చదువుచున్నాడు.

"అయ్యా ఇంగ్లీషయ్యా నీవు హిందుస్థానానికి స్వాతంత్ర్యమిస్తివా నీకు పాదపూజ చేస్తున్నాను."

అని యుద్ధాదిలోనే హిట్లరన్నాడు.

"పాట్లలపైన ప్రాణిఇండియా వాసులకుఇంగ్లీషువారు నడిచేదానికి శిక్షరి"

అన్న నీతినికూడా యుద్ధానికిపూర్వము ఈ హిట్లరు కశిపుడేఅనియుండెను. మన ఇంగ్లీషువారుమాత్రము ఆదిలో అనగా చేంబర్లేనుగారి కాలంలో మేము ప్రపంచాన్ని యుద్ధరించుతామని చెప్పిరి. తర్వాత యూరోపునే యుద్ధరించుతామనిరి. మరితర్వాత చర్చిలుగారు మంత్రిగారైన వెంటనే "ఈయుద్ధములోమేము గెలువడమే మాయుద్ధాశయం"అనిస్పష్టముగాచెప్పిరి. అయితే మొన్ననే ఇంగ్లాండు విదేశాంగమంత్రిగారైన ఏడన్ గారిట్లన్నాడు.

"విశాలప్రపంచేములో హిట్లరుపద్ధతికి మా పద్ధతికి చోటుచాలదు.

"హిట్లరుయొక్క ప్రపంచములో మానవులలో సమానతలేదు.

"మేము హిట్లరును ధ్వంసముచేసి దేశాలన్నియు సుఖముగా శాంతముగా సురక్షితముగా ఉండేటట్లు చేస్తాము"

ఈతత్త్వాలు చాలా బాగున్నవి. వీరివంటిభావాలే యింగ్లీషువారిలో చాలామంది కున్నవనుకొందము. ఏదో యింగ్లీషు ప్రైవేటుహోటళ్లలో మాత్రము అప్పుడప్పుడు నల్లనిహిందూస్థానీయులనురానీయరుఅంతే. అమెరికాగొప్ప సామ్రాజ్యవాది. అయితే అచ్చటనీగ్రోలను ప్రజలు చిన్నచిన్నతప్పులకే తిత్తులొలిచికాల్చిభస్మముచేయుదురు. రూజ్వెల్టుగారి అమెరికాలో హిందూస్థానీలకు మాత్రముపౌరత్వస్వత్వములేదు. కనడావారిభీమాకంపెనీలు కనడావ్యాపారము మనదేశములో బాగాజరుగుతుంది. కాని కనడాలోనికి కాలాహిందుస్థానీ కాలుపెట్టకూడదు. దక్షిణాఫ్రికాలో ఇప్పటి ప్రధానమంత్రిగారే పూర్వం గాంధీగారితో సంధిచ్చేసుకొనియుండిరి. కానియింతవరకు అచ్చటిభారతీయుల నందరినినా తనబ్రాహ్మణులనుగూడా వర్ణాశ్రమాచారగరిష్ఠులైన హిందూఆర్యులనుగూడ సాక్షాత్తుగా చండాలురనుగా జూచుచున్నారు. ఈయంశాలనుబట్టి ఈయుద్ధమువలన ఆఫ్రికా ఏషియాఖండాలకెట్లు ముక్తికలుగును? ఇంతవరకు ఒక్కరుకూడా ఈఖండాలలోని దేశాలకు స్వాతంత్ర్యమిత్తుమనిచెప్పకపోయిరి.

అయితే యుద్ధమూలమునఅంతా నష్టమేనక్లేనాఅంటే అంతాఅని చెప్పజాలము.

The old order changeth.
Yeilding place to new
And God fulfills himself in
many ways

పాతదిమారుతుంది కొత్తది వస్తుంది. దేవుడు తన సంకల్పాలను ఎన్నోవిధాల సిద్ధింప జేసుకొనును అని ఆంగ్లకవియగు టెనిసన్ మహర్షి వ్రాసియున్నాడు.

యుద్ధములో హాలెండు ఓడిపోయినతర్వాత వారిఅధీనములో ఉండే జవాబోర్నియో సుమిత్రాది తూర్పు ఇండియా ద్వీపాలకు స్వాతంత్ర్యము ఇస్తామనిచెప్పినారు. ఇప్పుడుయజమానికే స్వాతంత్ర్యములేదు. కావున తనకది లభించిన తర్వాత మీకున్నూ కాస్త ఇస్తాము అనికూడా సాపుగా చెప్పలేదు. "మీ రాజ్యాంగములో అభివృద్ధికలిగించుతాము" అని తియ్యనిమాటలతో రాజకీయులంకాశాస్త్ర నియమాలకు ఏమిన్నీ ఉల్లంఘనముకాకుండా పదాలను జోడించి నాజూకుగా సెలవిచ్చియున్నారు.

సిరియాదేశము గతయుద్ధములో ఫ్రెంచివారిభాగానికివచ్చెను. అప్పట్లో అదిపరామర్శక దేశముగా(Mandatory మాత్రమే కొన్నిఏండ్లు ఫ్రెంచివారిక్రింద ఉంటుందని చెప్పినారు. కాని అచ్చట నిరంతరము ఈ ౨౫ ఏండ్లు స్వాతంత్ర్యానికి గడబిడలు జరుగుచునేయుండెను. ఫ్రాన్సుకూడా పడిపోయెను. అప్పటికిన్ని వారు సిరియాకు స్వాతంత్ర్యమిచ్చినామనోఅని గాలికిపొయ్యే పేలపిండి కృష్ణార్పణమస్తుఅని అన్నట్లుగానైనా అనరాదా మరి! మొదటినుండి ఏభావనఉంటే తుదికాలములోకూడా ఆ భావనఉంటుంది.

"ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః కంఠావరోధన విధౌస్మరణంకుతస్తే!"

అని ఊరకనేఅన్నారా మనపెద్దలు. సిరియాపై ఇంగ్లీషువారు దండయాత్ర సాగించవలసివచ్చెను. అప్పుడు "ఫ్రీఫ్రెంచి" సంఘమువారున్నూ,ఇంగ్లీషువారున్నూకలిసి సిరియాతో "మీకు స్వాతంత్ర్యము ఇచ్చివేసినాము" అని ముక్తకంఠముతో అన్నారు. చూచినారా? ౨౫ ఏండ్లనుండి పోరాడితే రాని స్వాతంత్ర్యము ఈనాడు అడుగకుండానే ఊడిపడింది. దీనినే దేవునిలీల అనిఅంటారు హిందువులు. యూగోస్లావియాలో ఎన్నో ఏండ్లనుండి క్రోషియావారు మాండలిక స్వాతంత్ర్యమును కోరుచుండిరి. జర్మనుప్రళయము ముంచుకొనివచ్చేముందు ఈటాలున క్రోషియా కోర్కెను యూగోస్లావియా అంగీకరించెను. కాని కఫపిత్తకాలములో చేసిన చికిత్స వ్యర్థమౌతుంది. అమెరికాలో నీగ్రోలపై ఇప్పుడు అమెరికాప్రభుత్వానికి ప్రేమబాగాకుదిరింది. మాంటెనీగ్రో అను చిన్నద్వీపానికికూడా ఒక రాజు దొరికినాడు. ఇవన్నీ ఒక యెత్తు ఐస్లెండు ముచ్చటలు ఒకయెత్తు. డెన్మార్కుఅనేదేశం మన హైద్రాబాదులోని ఒకజిల్లా అంతటిది, దానికి గూడా ఒక దాస్యదేశము ఐస్లెండు అనేదిఉండింది. డెన్మార్కును హిట్లరుకశిపుడు చీకటిలోనే ఒకగంటలోనే కబళించివేసెను. ఇక ఐస్లెండు గతియేమి! ఐస్ లెండు ఇంచు మించు ఇంగ్లాండుఅంతటి దేశము. అయితే అది హిమ మయము. అందుచేత అచ్చట ౧,౨౦,౦౦౦ మంది మాత్రమే ఉన్నారు. వారుకూడా "మేమును స్వతంత్రులమైనాము"అని మొన్ననే ప్రకటించుకొన్నారు. చూచినారా ఇదిన్నీ యుద్ధఫలితమే! దేవునిలీలయే!! ఈవిధంగా ఇంకా ఎన్నెన్నినాటకాలను నానా దేశాలచేత ఆజగన్నాటకసూత్రధారి ఆడించనున్నాడో యేమో ఆ హిరణ్యగర్భునికే యెరుక!

ఇన్ని చెప్పినారుకాని ఘనబ్రిటిషువారినిగురించి చెప్పలేదని పాఠకులు అనుకొనకుందురుగాక. బ్రిటిషువారలో ఏకొన్నిలోపాలున్నా వారలు నిజంగా మనకుప్రియులు. వారికిని మనకునులంకె విధాతయే కుదిరించినాడు.ఇంగ్లీషువారు తమకొరకై యీయుద్ధములో దిగలేదు. స్వాతంత్ర్యము కోలుపోయిన దేశాల మొరలను విన వలసి వచ్చెను. వారికై యీ వేధయంతయు పడుచున్నారు. ఇంగ్లీషువారిది ధర్మయుద్ధము. అందుచేత వారికే తుదిజయము కలుగునని దైవవిశ్వాసము కలవారందరును నమ్ముచున్నారు.

కొయ్యలతోచేసిన జర్మనీటాంకులు

రష్యన్ సైనికులు ధ్వంసంచేసిన ఒక టాంకుదళంలో చాలా భాగం కొయ్యతోతయారైనదని మాస్కో రేడియో ప్రకటన తెలుపుతున్నది.

విరమణము

చిలుకూరు ఆంధ్రమహాసభలో గావింపబడిన ఆంధ్రపద నిర్వచనముమార్పును నిరసించి శ్రీచావా వెంకటకోటయ్యగారు ఒరంగల్ ఆంధ్రజనసంఘకార్యదర్శిత్వమును వదలుకొన్నారన్న వార్త గతసంచికలో ప్రకటింపబడినది. ఇదిసరియైనపద్ధతికాదని మేము చెప్పవలచుకొన్నాము॥ సంస్థను నడిపించునాయకుల దృక్పథముకూడా ఒక్కొక్కమారుతప్పదారిపట్టవచ్చును. దానివలన సమాధానపడనివారు సంస్థకు నష్టముకలిగించకూడదు, సంస్థనుండి సంబంధము చాలించుకొనినతప్పుసవరణకాదు. తప్పనితలంచినవారు దానిలోనే గట్టిపట్టుతో నుండవలెను. తమ భావాలుకలవారిని ఎక్కువగా అందుచేర్పించవలెను. ఆ ప్రయత్నములుబాగా చేసినతర్వాత ముందుసభలోతాము తప్పనిభావించిన నిబంధనలను తమసంఖ్యాబలముచే మార్పించవలెను, ఆవిధముగాచేయుటయే ప్రధానకర్తవ్యముగా నుండునుకాని సంబంధము వదలుకొనిపోవుటలో తాము తప్పనిభావించిన విషయము రద్దగుటకుమారుగా స్థిరపడిపోవును. ఆంధ్రపదనిర్వచనముపై ఆసక్తికలవారందరును తమతమ స్థానాలనుంచుకొని తమభావాలు కలవారిని ఇంకాయెక్కువమందిని జిల్లాసంఘాదులలో చేర్చి ఈసంవత్సరమంతా మంచిప్రచారముచేసి ముందుమహాసభలో తమవారే ఎక్కువ ప్రతినిధులుగా వచ్చేనట్లు చూచుకొని నిర్వచనమును మరల మార్పుచేయించుకొనవలెను.

అయితే యీఅంశాన్ని ఇప్పుడ ఆంధ్రమహాసభను నడుపు నాయకులును గమనించకపోరు. అధికార పదవిలోనున్నందున దానిసహాయముతో వారును మంచిపట్టింపుతో, శక్తిసామర్థ్యములతో తమభావాల ప్రచారముకూడా చేయుదురు. దానికి వెరవవలసిన పనిలేదు. "యత్నే కృతే యది న సిధ్యతి కోఽత్ర దోషః!"మహాసభలో ఛందకాలిచ్చేసభ్యులు వ్యక్తిత్వముకల వారై యుండవలెను. నాయకులేదిక్కుచూతులెత్తితే అదిక్కుఛందకాధికారులగు ప్రతినిధులు చేతులెత్తు నిర్బంధములేదు. అవసరమైతే నాయకులనుకూడా ఓడించవలెను. ఇంకా అవసరమైతే అన్యులునాయకులనేమార్చవలెను. ఈవిధముగా చేయవలసిన ప్రయత్నాలంతాచేసినను తమభావాలకు ఇంతలో విజయముకలిగే సూచనలు లేకుండిన అప్పుడు సంస్థనుండి సంబంధవిచ్ఛేదము గావించుకొనుట సరియైన విషయముగా నుండును. కావున చావా వెంకట కోటయ్యగారు తమ రాజీనామాను వాపసు తీసుకొనుట భావ్యము. వీరివలె రాజీనామాయివ్వదలచినవారు అట్లు చేయుగూడదనియు పైసూచనలు దృష్టిలోనుంచుకొని పనిచేయుదురనియు అభిప్రాయపడుచున్నాము.

అప్పుడేజర్మనీకి సైనికులకొరతా?

లండను జూలై ౧౧

జర్మనీకి స్విడ్జర్లాండుకు మధ్యనున్న సరిహద్దులలో జర్మనీవారు తమసైనికదళాలనుతొలగించి వారికిబదులు నాజీ ముసలివారిని నిలుపుచున్నారని మాస్కోనుండి రేడియోవార్తవలన తెలియుచున్నది.

డక్కా కల్లోలములు పూర్తిగా తగ్గలేదు

ఢాకాలో యింకా కొట్లాటలు, ఖూనీలు తగ్గలేదు. శుక్రవారం కేడీలిద్దరు చాకలివానిని కత్తితో పొడిచినారు. ఒక కేడీనకూడా ఒకడు కత్తితో పొడవబడినాడు. ఇదివరకు ఆరంభించిన కల్లోలము లింకా జూను ౨౦ తేదీన మళ్లీ తలయెత్తినవి. అప్పటి నుండి యిప్పటివరకు ౩౨ మంది చనిపోయినారు. ౭౯ మంది గాయపడినారు. ౪౦౦ మంది అరెస్టయినారు.

ఈసందర్భంలో జిల్లా మేజిస్ట్రేటుగారు క్రి. ప్రొ. కోడ్ ౧౪౪ సెక్షను క్రింద ఒక ఆజ్ఞ ప్రకటించినారు. ఆయాజ్ఞ ప్రకారం ప్రజలపత్ర్యం ఏమంటే, ప్రభుత్వాపు కార్యాలయమున్న యింటిమీద ద్వారాలపై కనుకమయిండ్లలో ౧౪ ఏండ్లకు మించిన వయస్సుగల పురుషులెందరున్నారో వారందరి సంఖ్యను వ్రాయవలెను—ఇదేవిధంగా కర్మాగారాలలోను దుకాణాలలోను కూడా ఆయా తావులలో ఎంతెంతమంది పురుషులు పనిచేస్తున్నారో తలుపులమీద సంఖ్య ప్రకటింపబడాలి.

స్వర్గస్థులు — బు. శే. రావుగారు

౩౦ సంవత్సరాలనుంచి విజయనగరం మహారాజావారి యాంగ్లకళాశాలలో ఆంగ్లభాషప్రధానాధ్యాపకులుగాను, మద్రాసువిశ్వవిద్యాలయంలో ద్రవిడభాషాపరిశోధకులుగాను ఉండి ౧౯౨౪ సం||లో విజయనగరం మహారాజావారి ఆదరణతో "ఆంధ్రరిసర్చి విశ్వవిద్యాలయమును స్థాపించి యాంధ్రసాహిత్యములో అమానమైన కృషిచేసి కీర్తిపొందిన బుర్రా శేషగిరిరావుగారు జూలై ౧౧ తేది ఉదయం ౪ గంటలకు స్వస్థానములో మరణించిరని వార్త ప్రకటింపబడినది. వీరివయస్సుమరణించునప్పటికి ౫౬ సం||

హావెలు సేనాని ఆగమనము

భారతదేశమునకు సర్వసేనాధిపతిగా నియమింపబడినవావెల్ గారు ఇండియాకుచేరుకొన్నారు. వీరియానియామకమునుయొక్క ప్రాముఖ్యాన్ని గురించి "టైమ్సుఆఫ్ ఇండియా" అనుపత్రిక యిట్లు వ్యాఖ్యానించుచున్నది.

"ఇండియా సర్వసేనానిగా నియమింపబడిన వావెల్ సేనానిగారు ఇరాకునకుకూడ సేనాధిపతిగా నుందురు. ఈవిధముగా ఇరాకును రక్షించేభారముకూడా యిండియామీదనే పడవేసినారు. గతమహాయుద్ధములో మెసపొటేమియా యుద్ధాన్ని నడిపించినవారు భారతీయ సర్వసేనానియే.

"ఇరాకుయొక్క యీభారమును భారతదేశమునకు ఒప్పగించుట చాలముఖ్యవిషయము. ఇప్పటికి సిరియా బ్రిటిషువారికి స్వాధీనమయింది కనుక శత్రుసేనలు సిరియాగుండా యిరాకునకును, ఇరాకుమీదుగా ఇండియాకునుచేరుట కవకాశం లేదు. కానిజర్మనులు రష్యాలోని కాకేషియనును వశపరచుకొన్నట్లయితే అక్కడనుండి సిరియా ఇరాకులలోనికివారుచేరుకొనవచ్చును. కనుక ఇట్లుజరుగకుండా ఉండవలెనంటే ఏటికి వావెలు వంటిసమర్థుడయిన సేనానిచాలా అవసరము. ఈ సమయంలో భారతీయులు అధికముగాసహాయపడవలెనని బ్రిటిషుప్రభుత్వమువారుకోరినట్లయితే వారికోరికను అన్నిపక్షాలవారూ అంగీకరింతురనుటలో సందేహంలేదు."

యునైటెడ్ స్టేట్సు సేనలు ఐస్లెండ్ ఆక్రమణ

బెర్లిన్ బుద్ధిపూర్వకంగా మౌనం దాల్చింది

ఇటలీ నిర్లక్ష్యవైఖరి నటిస్తున్నది.

ఐస్లెండును యునైటెడ్ స్టేట్సు ఆక్రమించడం విషయమై బెర్లిన్ మౌనందాల్చింది.

విదేశపత్రికా విలేఖరులు జర్మన్ వైఖరి గూర్చి తెలుసుకోడానికి బెర్లిన్‌లో బాధ్యతగల వర్గాలవారిని అడిగిన నప్పుడువారు ఈవిషయమై ఇదివరకు ఉత్తరువులురాకపోవడంచేత ఏవ్యాఖ్యానంచెయ్యడానికి వీలులేదని చెప్పినారట.

రూజువెల్టుల ధ్యక్షుడు ఇప్పుడు పశ్చిమఆఫ్రికన్ ఔట్‌పోస్టులను కూడా సంపాదించాలని అమెరికన్ పత్రికలు బహిరంగంగా సూచన చేస్తున్నవి, ఐస్లెండును ఆక్రమించడంలో రూజువెల్టు అధ్యక్షుని చర్యను అమెరికన్ ప్రతికాభిప్రాయం పూర్తిగా బలపరుస్తున్నది.

పసిఫిక్ లో సంఘర్షణ రావచ్చును

"ఇతరదేశాలకు అమెరికన్ సహాయం జపానుకు ఒక ప్రమాదంగా వున్నది." అని టోకియోలో జపాన్ నావికాదళ ప్రతినిధి ఒకడు తన దేశస్థులకు హెచ్చరిక చేశాడు. పసిఫిక్‌లో సంఘర్షణ రావచ్చునని దానికి జపాన్ సిద్ధపడి వుండాలని అతడన్నాడు.

బ్రిటిష్ సేనలు ఐస్లెండు ఇంకావిడిచి పెట్టలేదు

బ్రిటిష్‌సేనలు ఐస్లెండును ఇంకావిడిచిపెట్టలేదని నేడు విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకడుచెప్పాడు. అమెరికన్ ఆక్రమణ పూర్తి అయ్యేవరకు బ్రిటిషుసేనలు అక్కడే వుండవచ్చును.

ఐస్లెండ్‌ను ఆక్రమించడం యునైటెడ్ స్టేట్సు రక్షణకు అని వండెల్ విల్కీ అన్నాడు.

ప్రకటన

సేవాసదన్‌లోచేరు స్త్రీలవద్దనుండి దరఖాస్తులుకావలెను. గృహసంబంధమగుపనులు చేతిపనులు నేర్పబడును. 5గురుస్త్రీలకు ఉచితముగా నివాసమునకు, భోజనమునకు సదుపాయములు చేయబడును. ఇతరులుకూడ ఇచటనేఉండదలచిన ఏర్పరుపబడిన ఫీజునిచ్చిఉండవలెను. దరఖాస్తులు 1941 జులై25వ తారీకులోగా చేరవలెను.

సెక్రటరి

మహిళా సేవసదన్

సుల్తానుబజారు

హైదరాబాదు. దక్కన్

హైదరాబాదు బజారు ధరలు

తేది ౭-౧౦-౫౦ ఫ.

పల్లా ౧కి ౧-౪౦ సేర్లచొప్పున ధరలన్నీ ఇవ్వటిక.

వివరము	పల్లా ౧కి ధర రూ	అ	పై
వడిసాంబర్లు	౪౦ నుండి ౪౧		
సంబర్లు	౨౨	౦	౦
త్రిల్లకోగాలు	౨౨	౦	౦
రాంసాగర్లు	౧౯	౮	౦
జానక్రాం	౨౦	౦	౦
,,	౨౧	౦	౦
అర్కాటి	౧౭	౦	౦
,,	౨౧	౦	౦
కోనామణి	౧౪	౮	౦
బుడుములు	౧౫	౦	౦
దేశావరి	౧౫	౦	౦
గోధుమలు			
శర్బతి	౧౭ నుండి ౨౦		
బన్సీ	౧౯	౮	౦
అమ్మాకీ	౧౬,	౮	౦
పోటియా	౧౫	౮	౦
ఎర్రగోధుమలు	౧౫	౮	౦
జొన్నలు			
తెల్ల జొన్నలు	౧౦ నుండి ౧౧		
పచ్చజొన్నలు	౯	౮	౦
మడిక జొన్నలు	౮	౧౨	౦
సెనగలు	౧౬	౪	౦
కందులు	౮	౧౨	౦
మినుములు	౧౨ నుండి ౧౩		
ఉలవలు	౧౩	౮	౦
సజ్జలు	౯	౮	౦
పప్పులు			
సెనగ పప్పు	౨౧	౦	౦
కంది ,,	౧౫	౮	౦
పెసరసెనగ ,,	౧౯, ౨౦	౦	౦
ఉలవ ,,	౧౫	౦	౦
మినప ,,	౧౯	౮	౦
పెసర ,,	౧౭	౮	౦
బెల్లము	౧౧ నుండి ౧౩		
ఉప్పు	౧౨	౧౩	౦
ఉల్లిగడ్డ	౧౩ నుండి ౧౪		
తెల్లగరుగు	౧౨ నుండి ౨౨		
చక్కెర మణుగు [౪౦ సేర్లు]			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు ,, ,,	౧౩	౧౨	౦
ఎర్రచక్కెర ,, పల్లా	౧౩, నుండి ౧౫		
దర్గచక్కెర ,, ౪౦ సే.	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ మణుగు ౧౨ సే.	౪	౪	౦
అల్లం ,, ,,	౪	౧౨	౦
మణుగు ౧౨ సే.			
కొబ్బెరనూనె ,,	౪	౮	౦
కుసుమనూనె ,,	౩	౪	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుసెనగనూనె ,,	౨	౧౪	౦
కిరోసిన్ (గ్యాస్) ,, డబ్బా ౧కి			
నెయ్యి మణుగు ౪౦ సేర్లు			
విదరు నెయ్యి ,,	౪౮	౦	౦
తెలంగాణా ,,	౪౫	౦	౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧	౨	౦
బంగారు తు|| ౧కి	౫౦	౪	౦
వెండి ౧౦౦ తు	౬౧	౦	౦
,, తు ౧కి	౦	౧౧	౬
సవరన్ ౧కి కల్దారు రూ-	౨౯	౮	౦
మారకం			
హాలీకి కల్దార్లు	౧౬	౮	౦
కల్దారుకు హాలీలు	౧౬	౬	౦
అముదాలు బస్తా	౧౧	౪	౦
వేరుసెనగ ,,	౮	౪	౦
బుడ్డలు పల్లా ౧కి	౯	౪	౦
పప్పు ,,	౧౨	౦	౦

గమనిక:—

ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము. అయినను ఏదైన పొరపాట్లున్నచో దానికి పత్రికవారు బాధ్యులుకారు.

స్వాస్థ్యసుధ

వేపచెట్టునుండి లాభము

నేడు ప్రపంచములో వేపచెట్టునుగుర్తెరుగనివారుండరు.. ఆర్యావర్తములో ఆబాలవృద్ధులు సహితముదీనిని తెలిసియేయుందురు. అయినను మనము దాని గుణముల తెలిసికొనుట లేదు. ఇదెంత యొ దౌర్భాగ్యము. మనదేశీయవస్తువులనువను తెలిసికొనక వాటిలాభములనుండి వంచితులమై యుండవలదు.

వేప

ఇదిశీతలము, చేదు, కఫము, క్రిమి, వ మనము, ఉబ్బు, ఇంకఅనేకవిధములైన పిత్తదోష ములను విశేషముగ హృదయదాహమును శాం తపరచును. అధవాదగ్ద, జ్వరము, వాతము, కుష్ఠు, రుధిరవికారములు ప్రమేహాది రోగములన న్నిటినిపారద్రోలును.

కసు(పచ్చి) గాయములలాభము. తెలిక, చెడిమి, చెప్పుపుండును, మరియు, ప్రమేహార్బ ము లును, గుల్మ, క్రిమినివారణచేయును.

పండినకాయలలోలాభము. తినుటలోరుచ్యా రు యుండును, రక్తపిత్తశ్వేతవ్యాధికఫము మరియు రోగమును దూరీకరించును.

ఆకులచేలాభము– లేతఆకులు(చిగురు) తో, పిత్తమును శ్వేతవ్యాధిని మరియుకరోగము నశింపచేయును. మరియుఇది విషమును నశింప చేయునట్టిది.

తైలముతోలాభము– ఇదిచేదు గానుండి సప్త రోగము, క్రిమినాశనముచేయును. తైలముల్ని చనిరోమల పిత్తులతోకలాభముచే పొందగలు గుదురు.

పుష్పములచేలాభము– ఇదిచేదు గానుండి పిత్త మును క్రిమి, కఫమును నశింపచేయును.

సన్నగొమ్మలగుణము– వీటినిసేవించుటవలన దగ్గు, శ్వాస, క్రిమి, గుల్మ ప్రమేహాదిరోగములంత త్వరలోనే బాగుపడును.

పంచాంగము (చర్మము, పుష్పము, ఫలము, వేరు, ఆకులు,) ఇవన్నివస్తువులు రక్తదోషమును పారద్రోలును మరియుపిత్తదాహ, కుష్ఠురోగములను నశింపచేయుటలో రామబాణమువంటిది!

వేపయొక్క– ప్రయోగము (వాడుక) చైత్ర మాసములో వేపఆకునుమిరియాలసపప్పుతో పుడికిం చి భుజించిన, ఒకవేళవిషసర్పము కరచినదానివిష ముపై కెక్కదు. ఆకునుపల్చనిపచ్చడి వలెచేసి స్త్రీల స్తనములపై లేపనము చేసినయెడల పాలు స్రవించుట ఆగిపోవును. ఆకునునీళ్లలోపుడికించి సేవిం చినచో మనముకుష్ఠరోగముసునశించును. ఆకుయొక్క పుల్టిస్ పుండుపై చర్మముయొక్క సమస్తరోగము లపై చెడుగాలిసోకకుండులాగున కట్టినయెడల క్రి ములుచచ్చిపోవును, వేపనూనెతలపైరుద్దిన పేను గుడ్లుచచ్చిపోవును. వారపుజ్వరము వచ్చువారికి వే ప చ ర్మ చూ ర్ణ ము ఉపాసములు ప్రొద్దున ఉపాసములు సాయంత్ర ము చేయవలెను. శరీరములోపిత్తము లెక్కువనప్పు డు వేపమూసె పూయవలెను. ఇట్లుపూయుటవలన చర్మముయొక్క సమస్తవ్యాధులుశాంతింపగలవు, కొన్ని పుండ్లపైనదుంచిగ లోపలమాత్రం పది

యుండినవేపయొక్క– అధకాపేడ (నీరుగర్భ)పై లంపెట్టవలెను. కుష్ఠరోగముకు ఆహారసముపెట్టిన నశించుపోవును, వేపదంతధావనము చేసినయెడ ల ముఖవికారములు దూరమగును. మరియు శ్వా సకోశము బాధ్యపడమైయుండును. పెడిన గాయము లపై వేపనూనెత్వరగా సౌఖ్యమిచ్చును. వేపఆ కును నేతిలోకాని అవిసెనూనెలోకాని పుడికించి సన్నగానూరి పెట్టినయెడల పర్కాకాలపు పుండ్ల కు కురుపులకులాభముకలుగును. వేపఆకునీళ్లలో నూరిపుండుపైన కట్టినపుండునొప్పి తక్కువగును, చెడిపోయినపుండ్లు ఎన్నిమందులుపెట్టిన తక్కు వకానట్టివాటిపై మొదలువాటిపైకొంచెము సు న్నముతోపనముచేసి మెల్లమెల్లగరాయవలెను. రో యుగాగా రాయుగా ఎప్పుడు అందులోనుండి ఎర్రరం గుగల విషపూరితమైననీరుకళ్లునో అప్పుడుదాని నిశుద్ధజలముచే కడుగవలెను. మరల వేపఆకునుపు ల్టిసుకట్టవలెను– రెండవదినముమూడవదినము ఇ ట్లేచేయవలెను. అనంతరం నేతిలో మైనముకర గించి పొట్లమువలెచేసి పుండుపైకట్టినట్లయినపుం డువేగిరముగ బాగుపడును– చాలాకాలము వేప చెట్టుక్రిందవుండిన మరిదానికట్టెపొగలోకాల్చిన రోగ్దితులెన్నెడులల యెరీరనిక్వకలాఖపారం దా నిని సేవించిన రుధిరవికారము మ న మూకమైన కోథరోగము బాగుపడును.

శ్వాసరోగము నశింపచేయుటకు మొదటి రోజు పదిచుక్కలువేపనూనె సేవించనారంభిం చి ప్రతిదినము వకచుక్క–(పకారంబెక్కువచేసి నల భైరోజులు వాడినశ్వాసకు తప్పకలాభముకలుగు ను– శీతజ్వరమునశాంతపరచుటకు వేపలోపలచ ర్మముదంచి రసముతీసిదినమునకు రెండుమూడుసా ర్లుత్రాగినజ్వరము మాయమగును– వేపఆకునేతిలో వేడిముకలెచేసి కాల్పవలెను– కాల్చినముద్దము [టీకియా] లో నేతిలోని అర్ధభాగము మైనముచే యవలె. అతర్వాత అందులోనీళ్లుపిడుక వలెను, నీ ళ్లపైతెయ్యిపేరును– ఆట్టినెయ్యినితీసి పుంచుకొవ లెను– దీనినిసేవించిన [పైటీకున్న] కాళ్లుచేతులు పగుళ్లమానిపోవును– వేపచర్మమును కాల్చి భస్మ మును వస్త్రగాళితముగావించి కాయుదుపుండ్లపైపె ట్టినట్లయిన లాభముకలుగును– వేపఆకులరసము చె విలోవేసినచీము [ఫీట్] వచ్చుటతక్కువయి పో వును– ఇట్లురం రోజులువాడవలెను.

ఇట్లు
మంత్రి ఆర్యసమాజ్
వజీరాబాదు

రష్యాకు విరోధిఅయితే ఇండియాకుకూడాఅంతే!

జర్మనునాజీజమునునిర్మూలంచేయవలెనని మద్రాసు గవర్నరుగారి ఉద్బోధ

యుద్ధసహాయప్రచారముకొరకు సంచారము సాగించిన శ్రీమద్రాసు గవర్నరు గారు ౫–౭–౪౧ తేది మధ్యాహ్నం ౧ గంటలకు నంద్యాలకు చేరిరి. అచ్చటజరిగిన మహాసభలో గవర్నరు సర్ ఆర్థరు హోపుగారు తమ యుపన్యాసములో నిట్లన్నారు

"నాజీనియంత హిట్లరు మానవధర్మోలనుమూ లద్రోసి చిన్నరాజ్యాలస్వాతంత్ర్యాన్ని దగద్రో క్కి ఆరిలాతుసంగ్రామప్రవర్తించి బ్రిటిషువారితో కూడా యుద్ధానికితలపడినాడు. ఈపరిస్థితులలో బ్రిటిషుప్రభుత్వమువారు స్వాతంత్ర్యమును కో ల్పోయినరాజ్యాలకు మరలదానిని యిప్పించడా నికీ నాజీదౌష్ట్యాలను నాశనంచేయు టకున్ను యుద్ధములోదిగినారు. కనుక ఈసమ యంలో ప్రజలందరూ రాజకీయ, మత, జాతీయ భేదభావ్యాలనుమరచి, భవిష్యత్తులో మాకంతో నా

భారతదేశంలోని ప్రథమవిమానం

హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్టు ఫ్యాక్టరీ (బెం గుళూరు)లోని ఒకవిమానాన్ని తయారుచేసినా రు. భారతదేశములో తయారుచేసిన ప్రథమవిమానమి దియే. దీనిని జూలై ౨౪ తేదినాడు ఇండియాప్రభు త్వమునకు అందజేయుదురు. ఇంకొన్ని చెక్కతో సంబంధములుగల పనులుజరుగుచున్నవి. త్వరలో బెంగుళూరులో పరీక్షగాయెగురగలదని తెలియ చున్నది.

ఆరు కోట్లసైన్యముకలిగిన సోవియట్ రష్యా యుద్ధములో యథా శక్తిగా, బ్రిటిషు, మిత్రమండలిదేశాలకు మానావ ధన, శరీర, వస్తుసహాయరూపముతో పాటుపడ క తప్పనివిధియగును. యీయుద్ధంలో బ్రిటిషువా రుగెలవడమే హిందూస్థానమునకు శ్రేయస్కర ము"అని పిలుపిచ్చిరి.

ఆంధ్రమహాసభా నాయకులకు విజ్ఞప్తి

రైతులు, కూలీలు కూటికిలేక మలమల మాడుచున్నారు

(ఓ-వి)

కరీంనగరం ౨—౧౦—౫౦

మా కరీంనగరంజిల్లా ఆంధ్రజన స్థానిసంఘ సభ్యులము. కొన్ని జిల్లాలపరిస్థితులు బాహ్యంగా చూచినది గోలకొండపత్రికాముఖమున విన్నవించుకొనుచున్నాము. కాన బాధ్యులగు ఆంధ్రమహాసభానాయకులు తగుచర్యగైకొనుటఅత్యవసరము. ముఖ్యముగా జనగామ సిద్ధిపేటతాలూకాలలో చేర్యాల సిద్దిపేట పరిసరగ్రామములలో ... రైతుల కష్టములు ... వారి రైతుల కష్టనివారణలో ... ఆంధ్రమహాసభానాయకులు కూడ తెలియకుండెను. యథాశక్తి ఆంధ్రమహాసభలక్ష్యములను బోధించితిని. ... ఆంధ్రమహాసభనల్లగొండజిల్లాయందు ... జిల్లాయందు జేసినప్రచారంబునకు ... రైతులకష్టనివారణమందు శ్రద్ధవహించక పోవడంబాలవిచారకరము.

రైతులకష్టములను హైదరాబాదు గోలకొండపత్రికాముఖమున తెల్పుచున్నాము. ఈసంవత్సరమునా ర్ద్రభగవానుడు తీక్ష్ణదృష్టి సారించి గగ్గోలు పుట్టించెను. ... రైతులవారివద్ద నుండుగడ్డి ... అంతమునకు ... ధారకైచియుండెను. కాని వారి దురదృష్టముకొలది ... కార్తిమధ్య ఒకరోజు ... సారంతప్పి ... చెరువుల్లం ... యుండెను. ... భాగ్యమునకొని రైతులు ... కొన్ని ... శిక్షణ ... చున్న

వి, రైతులువున్నగింజలు భూమిపైచల్లి రిక్తహస్తులైరి. ఉన్న వారు ... పశువులకు నీరు పెట్టుచున్నారు. ఇతర గ్రామములలో నిల్వలువూరిగా ... గ్రామప్రజలు ఆరోగ్యమును లెక్కించక మురుగనీరు త్రాగుచున్నారు. రైతులు కూలీలు కూటికిలేక మలమలమాడుచున్నారు. ఉన్నకూటిగింజలనమ్మి ... రూపాయిలకు ఒక ... గడ్డిపోపున ... మైళ్ళదూరంనుండికొనితెచ్చి మేపుచుండిరి. ఇప్పుడా వారివద్దకొనుశక్తిలేదు. పశువులకు మేతలేక నీరుసరిగాదొరకక దినాలతరబడి ... ఉపవాసముండుట ... పశువులు ... గాలిచే అధికసంఖ్యగా చనిపోవుచున్నవి. ఇదివరకు ఏవైద్యసహాయంకూడలభించలేదు. రైతులకుప్రభుత్వసహాయంకోరు ధైర్యశక్తులులేవు. ... ప్రజాసేవకులుకూడ ... ఇదివరకే ... ప్రభుత్వంచే ... పశువులు రోగాలచేమరణించుట ... ఇంతవరకు తీక్ష్ణముగాయున్నవి. వర్షంలేదు. వాయువువిపరీతముగా వీచుచున్నది. ... మొలచినమొలకలు ఎండుచున్నవి. రైతులు ఇదివరకెన్నడట్టి విపరీతకాలంజాడలేదని ప్రలాపిస్తున్నారు. ఒకవేళ ఈ ౩-౪ రోజులలో వర్షంకురిసినా పైరుమాత్రం బాగుపడునేమోకాని పశువులకు మేతలుమా

త్రం ఒకనెలకుఅందగలవు. ఒకవేళ వర్షంపోయినచో ముసురుకారంభించినా చావగామిగిలినపశువులన్ని మేతలులేక అన్నహారామచంద్రాయని పరలోకమేగవలసినదుస్థితి రానున్నదేమోఅని రైతులు భీతిల్లుచున్నారు. కావున రైతులభీతినితొలగించుటకొరకై దేశసేవకులుముఖ్యముగా ఆంధ్రమహాసభకుబాధ్యతగలనాయకులు శ్రద్ధగైకొని తక్షణం ప్రతిజిల్లాతాలూకా గ్రామాదులయందు పర్యటనసల్పి తగుసౌకర్యములు ... రైతులకు ప్రభుత్వంచేయుటకు ... కలిగించిఆంధ్రమహాసభ ప్రజాకష్టనివారిణి ... అంతటవ్యాపింపచేయుదురని ఆశిస్తాము. ఇట్టిపరిస్థితులే కరీంనగరంజిల్లాయందు ... తెలియుచున్నది. కావున జిల్లాసంఘం నిద్రించక తగుచర్యగైకొని ... ప్రభుత్వమునకు తెలియపరుస్తు వారిచేతగుసహాయం ప్రయత్నిస్తువుంగి. అవసరమైతే ఆంధ్రమహాసభ అధ్యక్షులవారిపర్యటనసల్పించి ప్రభుత్వమునకుసత్యమైనతీర్మానాన్ని పంపించుటభావ్యమని హెచ్చరించుచున్నాను.

వరంగల్ వర్తకసంఘ సమావేశము

వృష సం. ఆషాఢ శు ౧౨ ఆదివారం రోజున శ్రీరామలింగేశ్వరస్వామివారి దేవాలయమున సాయంత్రము ౭ం గంటలకు స్థాయిసంఘము వారు సమావేశమై తాత్కాలికోపసంఘాధ్యక్షులగు శ్రీయుత మాదిరాజు రామకోటేశ్వరరావుగారిని ఉభయులసమాచారమేమని విచారించగా వారొకజవాబుకోరిరి. రెండియున శైవ వైష్ణవపార్టీలతరఫున మేముచేయుతీర్మానముంగీకరించెదమని వ్రాతమూలకముగా తెల్పమనికోరిరి. అంతట ఉభయపార్టీలవారి జవాబురేమియుతేనందున అధ్యక్షులవారు తమకువచ్చిన (నిజాంరాష్ట్రసాహుకార్లసంఘము)వారిఉత్తరములు నియమావళి చదివివినిపించిరి. పిమ్మట రాత్రి ౧౦ గంటల వరకు వాదోపవాదములుజరిగినను ఆవలువిషయము తేలనందున వైష్ణవుల పార్టీ తరఫునుండి రాజశ్రీ వేముల లక్ష్మీనరసింహంగారిని శైవుల పార్టీతరఫున శ్రీయుత చిదిరాల సోమశేఖరం గారిని జనార్దనస్వామిని స్థాపించుదమని ... తెల్పిన తప్పకవొప్పుకొనెదమని యిరుపక్షములవారు అంగీకరించిరి. వారు పారమాదినములలో మాదిమయమున తెల్పగలమనిరి.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిబెన్చర్ బాండ్లు కొనువార్కి

సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీం.

(1) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3o/o ... బాండ్లు ప్రకటింపబడిన రేటు ప్రకారము కొన్నరు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు కొనుబాండ్లుకొరకు మొత్తములో ప్రతిశతి ౧౦ శాతం ముందుగా చెల్లింపవలయును. రు. 100 లకు అంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్లమొత్తము ... వాయిదాలుగా చెల్లింపవలయును. ... సంవత్సరములలో ... చెల్లింపవలయును.

(4) బాండు విలువనుపూర్తిచేయుటకై చెల్లింపబడిన కిస్తు మొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తి మొత్తముచెల్లించిన తరువాత బాండ్లుయియ్యబడును.

(6) బాండుమొత్తముపూర్తిగా చెల్లించినదరఖాస్తుదారునకు 2 1/2 వడ్డిలగిపోయి, బాండు ... చెల్లించబడును.

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించకముందే అస్వభావసిడ్డా బ్యాంకు వారి దానిని మార్కెటురేటుప్రకారము ... చెల్లించవలసినపైకమును పట్టుకొని మిగతపైకమునిత్తురు.

హైదరాబాదు-దక్కన్ — మేనేజరు.

28—8—40 — కె. జె., వికాజీ

సంవత్సరము చందా
౬ పావలా రూపాయలు
అసురూ.నాలుగు
౩ రూపాయలు
బ్రిటిషిండి యాలో
సాలి చందా
౫-౮-౦ రూపాయలు
పాఠశాలలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

Volume 16 | Hyderabad-Dn | Monday 14 th July 1941 | Number 21

వతన్ దారులు

యితరాజు జీడికంటి రామారావు గారి ప్రస్తావన

మన రాజ్యములో ఇత్తెహాదుల్ ముసల్మీను వారు ఏర్పడినది మొదలుకొని ఎన్నియో నూతన సమస్యలు పుట్టింపబడినవి-వారు అన్యోన్య సోదర భావముతో జీవించుచున్న అమాయికులగు హిందూముస్లింల లో విభేదకారణములు పుట్టించి ముస్లింలకు ప్రత్యేకమైన చాలపలుకుబడి సంపాదించిరి. ఆ ప్రయత్నములో వారు పారశీ జాతీయుల ఇతరులు పాలితజాతులుగా పరిగణింపబడవలెనను స్థితికి వచ్చిరి- ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సర్వాధికార సంపాదన కుప్రక్రమించిరి గాని [illegible] వంశ పారంపర్యముగా హిందువులలో అధిక సంఖ్యాకులు గ్రామాధికార పదవులు కొంత యున్నవి [illegible]

[illegible]

కొండలగువానిని అవార్లెల్లు వంశపారంపర్య గౌరవమని సంతసించుచున్నారో అట్లుగాక [illegible] ప్రత్యేకవృత్తులు (వ్యవసాయము, భూముల ఆదాయము వర్తక వ్యాపారాది)తో చాలిన జీవనాధారముల నేర్పరుచుకొనుచు [illegible] ప్రభుత్వము యొక్కయు, ప్రజల యొక్కయు, పనులను చేయగలుగుచున్నారు. కానివీరు కారు. అందుకనే వతన్ దారీ ధర్మమును [illegible] మూలాలమతీ (ప్రభుత్వోద్యోగ)ధర్మము [illegible] ప్రత్యేకవృత్తులను విసర్జించి, [illegible]

[illegible]

[illegible] ప్రభుత్వమిత్తబాదులో యుద్యోగ పద్ధతి [illegible] సహింపగలుగునో ఎవ్వరు యోచించినారు?

ఈవిధముగా క్రొత్త పద్ధతిలో మొత్తంరాష్ట్రమునందైన గ్రామాధికారులకు [illegible] ఉద్యోగ వేతనపద్ధతితో రు. [illegible] లను సంవత్సరమునకు కావలసివచ్చును. మన రాష్ట్రమున కేవల మాల్గుజారీ ఆదాయము దాదాపు [illegible] కోట్ల రూప్యములున్నవి [illegible]

[illegible]

హైదరాబాదులో ప్రత్యేకకళాశాల

పండిత దత్తాత్రేయప్రసాద్, వకీలుగారు (హైకోర్టు) ఇట్లువ్రాస్తున్నారు

ఇంతవరకు హైదరాబాదులోగల నిజాం కాలేజి, సిటీ కాలేజీలలో [illegible]

[illegible] ఎంతపరిహాసిస్తుందో ఆలోచించాలె. అయినా గ్రంథాలయ కార్యనిర్వాహకులు [illegible] చూడవలసివుంది-ఎవరికి [illegible]! ధనం పాడుపడినట్లే! [illegible]!

(ఒక పఠకుడు)

[illegible] నిజాం కాలేజీకి [illegible] దరఖాస్తులను సిటీ కాలేజీకి [illegible] దరఖాస్తులు చేరియున్నవి. వీనిలో సిటీ కాలేజి వారు [illegible] దరఖాస్తులున్ను, నిజాం కాలేజి వారు [illegible] దరఖాస్తులను అంగీకరించి మిగిలినవారిని త్రోసివేసిరి. ఇందుచే మిగిలిపోయిన విద్యార్థులవిద్యకై కొత్త కాలేజిని హైదరాబాదులో స్థాపింపదలచినారు- [illegible] ౧౦౦ దరఖాస్తులు చేరినవి. ఇంకొక ౧౦౦ దరఖాస్తులు చేరగానే కాలేజీ యేర్పాటున్నియు చేయసిద్ధముగనున్నారు. దరఖాస్తులు [illegible] "[illegible] బజారు, అర్గసమాజము, హైదరాబాదు" అను చిరునామాకు తమ దరఖాస్తులను పంపుకొనవచ్చును. జిల్లాలోని విద్యార్థులకు కావలసిన వసతులుకూడ యేర్పాటు చేయబడును."

[illegible] by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn Editor: S. Prathapa Reddy [illegible]